ప్రజాశక్తి
మంగళవారం 13 మే 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



వైసిపి కార్యాలయంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం, పామూరు రోడ్డులోని వైసిపి నియోజకవర్గ కార్యాలయం సోమవారం అగ్నికి ఆహుతైంది. హఠాత్తుగా కార్యాలయం ఎదుట ఉన్న పందిరి నుంచి మంటలు చెలరేగాయి. దానిని గమనించిన అక్కడున్నవారు వెంటనే పందిరిలో ఉన్న కార్లను బయటకు తీశారు.దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. మంటలు ఎలా చెలరేగాయి.. ఏమిటి అనే విషయం తెలియలేదు. .మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు.

దగ్ధమవుతున్న వైసిపి కార్యాలయం

ఇద్దరు విధేయులకు నామినేటెడ్..!

డాక్టర్ జెడ్ఎస్, మాలేపాటిలకు ఛైర్మన్ పదవులు - సీనియర్లు ఎదురుచూపు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో విధేయులకు పదవుల అవకాశం దక్కుతూనే ఉంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు ఛైర్మన్‌గా నెల్లూరులో ప్రముఖ వైద్యులు, టిడిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెడ్.శివ ప్రసాద్‌కు దక్కింది. కావలి నుంచి టిడిపి మాజీ ఇన్‌ఛార్జ్ ప్రస్తుత టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుకు ఎపి ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవకాశం ఇచ్చారు. ఇద్దరు నేతలు గత కొంత కాలంగా పార్టీకి విధుయులుగా ఉంటున్నారు. డాక్టర్ జెడ్ శివప్రసాద్ చిన్నపిల్లల వైద్యనిపుణులుగా ఉన్నారు. టిడిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా ఎప్పటి నుంచో పనిచేస్తున్నారు. ఒక సారి ఎన్నికలు నగర మేయర్‌కు అవకాశం ఉండడంతో జెడ్ఎస్‌కు పోటీచేసే అవకాశం కల్పించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, అందరి నాయకులకు, అటు అధిష్టానానికి విధేయులుగా కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లోనూ కీలకంగా పార్టీ వ్యవహారాలు చూశారు. ఇటీవల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి రాష్ట్ర స్థాయి పార్టీ వ్యవహారాల్లో ఉంటున్నారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌డేలోనూ చురుగ్గా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఛైర్మన్ పదవి అప్పగించారు. సోమవారం జెడ్ శివప్రసాద్, దంపతులు..టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను నెల్లూరు నగరం, మాగుంట లే అవుట్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శివప్రసాద్‌కు బీద శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీదచంద్ర ను డాక్టర్ జెడ్.శివప్రసాద్ శాలువాతో సన్మానించి పూలకుండీ అందించారు. బీదకు మరో సన్నిహితులు కావలి వాసి మాలేపాటి సుబ్బానాయుడుకు రాష్ట్ర స్థాయి పదవి దక్కింది. వైసిపి ప్రభుత్వంలో ఇక్కడ మాలేపాటి కీలకంగా వ్యవహరించారు. పార్టీ ఇన్‌ఛార్జ్‌గా కార్యకర్తలకు అండగా ఉండడంతోపాటు, పార్టీ కార్యక్రమాలు, లోకేష్, చంద్రబాబునాయుడు పర్యటలను దగ్గరుండి చూసుకున్నారు. ఓ దశలో కావలి టిడిపి అభ్యర్థిగా పేరు వినిపించింది. చివరి నిముషంలో కావ్య కృష్ణారెడ్డి రంగంలోకి రావడంతో అక్కడ సామాజిక సమీకరణల నేపథ్యంలో చంద్రబాబునాయుడు కావ్యకు అవకాశం కల్పించారు. అప్పటి నుంచి మాలేపాటికి, కావ్య కృష్ణారెడ్డికి పచ్చగడ్డేస్తే భగ్గుమంటుంది. ఒక దశలో సొంతంగా కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. పలుమార్లు కావలి తెలుగుదేశంపార్టీలో ఉన్న విబేధాలకు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదర్చుడానికి బీద రవిచంద్ర చేసిన ప్రయత్నాలు కొన్నిసార్లు పనిచేయలేదు. మాలేపాటికి రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వాలని బీద రవిచంద్ర గట్టిగా పట్టుపట్టినట్లు సమాచారం. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి డిబిసిబి ఛైర్మన్ పదవి మాలేపాటికి ఇవ్వాలని ఇటీవల టిడిపి జిల్లా సమన్వయకమిటీ సమావేశాల్లోనూ ప్రస్తావించారు. ఆ పదవి మెట్టుకూరు ధనంజ యరెడ్డిని వరించింది. రాష్ట్ర స్థాయి పదవి రావడంతో మాలేపాటితోపాటు ఆయన అను చరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతోనైనా ఎంఎల్ఎ కావ్య, మాలేపాటి మధ్య విబేధాలు సర్దుబాటు అవుతాయో చూడాలి. అనేక మంది సీనియర్లు నామినేటెడ్ పోస్టుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. మంత్రులు, ఎంఎల్ఎల సిఫార్సులతో పదవుల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ఎన్నో ఏళ్లుగా పార్టీకి విధేయులుగా పనిచేస్తున్నారు.కొందరు నాయకులు అదిగో, ఇదిగో అంటూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. మాజీ ఎంఎల్ఎలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు , కంభం విజయరామిరెడ్డి సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు.సీనియర్ నాయకులైనా మంత్రులు, ఎంఎల్‌ల చుట్టూ తిరుగూ తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కోవూరు నియోజక వర్గంలో ఎన్నో ఏళ్లుగా పార్టీకి విధేయులుగా ఉన్న పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డికి సరైన అవకాశాలు దక్కలేదని ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి టి. రమేష్‌రెడ్డి కుటుంబం ఒకప్పుడు పార్టీలో మంచి గుర్తింపు ఉండగా ఇటీవల మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.అను రాధకు ఏదైనా అవకాశం దక్కకపోతుందా అని ఎదురుచూస్తున్నారు. పార్టీ అధిష్టానం ఆచీతూచి వ్యవహరిస్తుంది. ప్రస్తుతం ఛైర్మన్లుగా బాధ్యతలు తీసుకున్న కొందరు పదవులే తప్ప, నిధులు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జెడ్ఎస్ శివప్రసాద్

మాలేపాటి సుబ్బానాయుడు

డిఎస్‌సి విద్యార్థులకు అవగాహన

విద్యా, మనో విజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి- నెల్లూరు

పోటీ పరీక్షార్థులకు విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని మాజీ ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణ్‌రావు సూచించారు. నగరంలోని డాక్టరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జె.ఎస్ విజ్ఞాన కేంద్రం, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోటీ పరీక్షల నిపుణులు, మాజీ ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ముద్రించిన విద్యా మనో విజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. కె ఎస్ లక్ష్మణరావు సారధ్యంలో పోటీ పరీక్షల నిపుణులు ఆర్ టి నాయుడు, డాక్టర్ టి ఆర్ నళిని, స్ఫూర్తి వెంకటేశ్వర్లు, ఆర్ వెంకట్రావు, జిఎల్ రత్న శేఖర్, ఆర్ మధుసూదన్, డి శ్రీనివాసులు విద్యార్థులకు వివిధ సబ్జెక్టులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ డిఎస్‌సి పరీక్షలో ఉత్తీర్ణులు కావాలంటే, ఇష్టపడి చదివి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని పరీక్షలకు హాజరు కావాలని అభ్యర్థులకు సూచించారు. ఆయన భారత రాజ్యాంగం, కరెంట్ అఫైర్స్ గురించి వివరించారు. ఆర్ టి నాయుడు జనరల్ నాలెడ్జి గురించి, డాక్టర్ నళిని సైకాలజీ గురించి, స్ఫూర్తి వెంకటేశ్వర్లు మెథడాలజీ గురించి, ఆర్ వెంకట్రావు తెలుగు సబ్జెక్ట్ గురించి, జి ఎల్ రత్నశేఖర్ ఇంగ్లీషు సబ్జెక్టు గురించి, డి శ్రీనివాసులు సాంఘిక శాస్త్రం గురించి బోధించారు. చివరగా లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ముద్రించిన సైకాలజీ మెటీరియల్‌ను అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణ్‌రావు

హెచ్ఐవి నివారణకు కళాజాత ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా లెప్రసి,ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టరు ఖాదర్ వలీ నేతత్వంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి సుజాత కళాజాతను ప్రారంభించారు. ఈ కళాజాత బందాలు జిల్లా లో పది రోజులపాటు హెచ్ఐవి తీవ్రత ఉన్న ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

పూడికతీత పనులు చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువల పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, సిల్ట్ ను రోడ్లపై ఉంచకుండా ప్రణాళిక బద్ధంగా తొలగించేయాలని కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17 వ డివిజన్ ఆకుతోట, బాబా నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. నెల్లూరు నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

24వ వార్డు టిడిపి అధ్యక్షులుగా మధు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డు టిడిపి అధ్యక్షుడిగా మధిర మధు తిరిగి ఎన్నికయారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి. నాగేశ్వరరావుకి కమిటీ సభ్యులకి. వార్డులోని కమిటీ సభ్యులకు ముఖ్య నాయకులకి. కార్యకర్తలకి ఎన్నికైన మధు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు. కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు. స్కందపురి ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు, . మాజీ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చిలకపాటి మధు. వడ్డెళ్ళ రవిచంద్ర .కొండయ్య . షేక్ రఫీ. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్. లంకనపల్లి బాల బ్రహ్మాచారి. రమేష్. పాపయ్య, బ్రహ్మయ్య .షేక్ బాజీ. వీనారాయణ. కాటా కిషోర్ . పల్లాపు శ్రీనివాసులు. పల్లాపు కొండయ్య. మధిర వెంకటేశ్వర్లు .షేక్ సుభాని. బ్రహ్మానంద ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో సోమవారం జరిగిన సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కథలు చదివించడం.. చెప్పించడం జరిగింది. స్కూలు మాస్టర్ పవన్ కుమార్ విద్యార్థులకు మ్యాథ్స్, క్విజ్ పై అవగాహన కల్పించాచరు. పద్యాలు,పాటల పోటీలు నిర్వహించారు. గ్రంథ పాలకురాలు పి నాగరాజుని పాల్గొన్నారు.

హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం : ఆంధ్రప్రదేశ్ హస్తకళలు అభివద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ గా నియమితులైన తిరుపతి జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్ర సాద్‌కు జనసేన మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావు శుభాకా ంక్షలు తెలియ జేశారు. జనసేన పార్టీలో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తున్న వారికి సరైన గౌరవం దక్కుతుంది అనడానికి ఇదే నిదర్శనమని ఆయన తెలిపారు.

మధును అభినందిస్తున్న టిడిపి నాయకులు అంగులూరి

గృహాలకు భూగర్భ డ్రెయిన్ కనెక్షన్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర పురపాలక పట్టణ శాఖ మంత్రివర్యులు పి. నారాయణ ఆలోచనల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న భూగర్భ డ్రైను వ్యవస్థను ప్రోత్సహించేందుకు కేవలం ఒక్క రూపాయికే గహాలకు కనెక్షన్ అందించే అవకాశాన్ని గహస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విలేకరుల సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు.

క్షయ నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా క్షయ నివారణ విభాగానికి సంబంధించి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ ఎస్ కే ఖాదర్ వల్లి ఆధ్వర్యంలో పిఎండిటి ఎం డి ఆర్ టి బి 2024 వ్యాలిడేషన కార్యక్రమం బివి నగర్ లోని డామేన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి స్టేట్ నుంచి నోడల్ ఆఫీసర్ డాక్టర్ తహసీనా , డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ భవాని పాల్గొన్నారు. 2024లో రిజిస్టర్ అయిన ముదిరిపోయిన టిబి రోగుల వివరాలను నిక్షే కి సంబంధించిన రిజిస్టర్ లను క్షేత్రస్థాయి నుండి పరిశీలించారు. జిల్లా టిబి నివారణ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా సమీక్షకు 'ఇంటూరి' హాజరు

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు ప్రకాశం భవన్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన సోమవారం జరిగిన ప్రకాశం జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సాంఘిక శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి , సహచర శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. . ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారులు దష్టికి తీసుకెళ్లారు.

సమీక్షలో పాల్గొన్న ఇంటూరి

నేడు సాంస్కృతిక ఉత్సవాల ముగింపు సభ

ప్రజాశక్తి-నెల్లూరు :సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే సాంస్కృతిక ఉత్సవాల ముగింపు సభ నగరంలోని జ్యోతిరావుపూలే విగ్రహం సెంటర్‌లో నేటి సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అత్తిమూరి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలు సంతప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని కూడా పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతిసోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. ఎండ తీవ్రత దష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులకు మంచినీరు, భోజన సదుపాయాలు ఊరటనిచ్చాయి. దీంతో అర్జీదారులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 387 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 131, మున్సిపల్‌శాఖకు సంబంధించి 42, సర్వేకు 35, పంచాయతీరాజ్‌శాఖకు 29, పోలీసుశాఖకు 62, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచలనరసయ్య పిలుపు నిచ్చారు. సోమవారం సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె బుక్ లెట్స్ ను ఆవిష్కరించారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్పు చేసి, నాలుగు చట్టాలుగా తెచ్చేదానికి పార్లమెంట్లో ప్రవేశపెట్టి, అమలు చేసే దానికి ప్రయత్నం చేస్తున్నారు. దీనివలన కార్మికులకు పని గంటలు పెరిగి, వేతనాలు తగ్గిపోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం, ఉద్యమాలు నిర్వహించేందుకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. కార్మికులకు ఎటువంటి విశ్రాంతి లేకుండా, పెట్టుబడిదారుల లాభాల కోసం, కార్మికుల శ్రమను దోచుకునే దుస్థితి ఏర్పడుతుందన్నారు. స్కీం వర్కర్స్ కు కనీస వేతనాలు అమలు కావడం లేదని, ట్రాన్స్పోర్ట్ రంగంలో మార్పులు చేయడం వలన ఆటో రవాణా రంగం కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులెదుర్కొం టున్నారన్నారు. స్కీమ్ వర్కర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఈ సమ్మె సందర్భంగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. సిఐటి యు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు ఎండి. అబ్దుల్ అజీజ్, ఎం. సుధాకర్, సంపత్ కుమార్, రంగయ్య, ఖాజావలి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కార్పొరేషన్ కార్యాలయంలో..

నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులను స్థానిక వార్డు సచివాలయాల ద్వారా మంజూరు చేస్తున్నామని, రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు ఉన్నవారు సంబంధిత సచివాలయాల్లో సంప్రదించాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల్లో ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సోమవారం ఉదయం నరసింహ స్వామిని, ఆదిలక్ష్మీ దేవి అమ్మవారిని దర్శించుకున్న ఆయన బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేశారు. స్వామివారి ఆలయానికి చేరుకున్న ఎంపి వేమిరెడ్డికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ ఇఒ, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎంపి వేమిరెడ్డి.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలక్ష్మీదేవి అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామిని చూస్తే చాలు మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రకృతి రమణీయతల మధ్య విరాజిల్లుతున్న స్వామివారి ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మెండుగా ఉండాలని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శించుకున్నవారిలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి తదితరులున్నారు.



బ్రహ్మోత్సవాల్లో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోరుతూ డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. . ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ బదిలీలు ప్రమోషన్లకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకుండా అధికారులు ఆన్లైన్లో మాట్లాడుకుంటూ ప్రక్రియలు చేయటం వల్ల ఉపాధ్యాయులలో అనేక సందేహాలు ఉత్పన్నమౌతున్నాయన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో ప్రతివారం విద్యాశాఖ అధికారులు సమావేశమై చర్చిస్తున్నప్పటికీ ఉపా ధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తున్న ప్రధాన సమస్యలపై విద్యాశాఖాధికారులు స్పందించకుండా, ఏకపక్షంగా చేపడుతున్న చర్యల వల్ల విద్యారంగం నష్టపోతుందన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి .చలపతి శర్మ మాట్లాడుతూ క్రొత్తగా 779 హైస్కూల్లు అప్గ్రేడ్ చేయడం, 9652 మోడల్ ప్రైమరీ స్కూల్లు ఏర్పాటు చేయడం హర్షణీయమే అయినా హైస్కూల్సులో 54మంది విద్యార్థులు ఉంటేనే 2వ సెక్షన్ కేటాయిస్తామనే వైఖరి తీసుకోవడం వల్ల ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ముఖ్యంగా గణితం, ఇంగ్లీషు సర్ ప్లస్ అవుతున్నాయన్నారు. ఈ వైఖరి విద్యారంగానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని,ఉన్నత పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు ఉంటే 2వ సెక్షన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు పి. సుభాషిని, జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శులు కె. నాగిరెడ్డి, ఎస్‌కె. ఖాజావలి,కె.వి. శ్రావణ్ కుమార్,ఎం. గంగాధర్ , కె. అనిల్ కుమార్ ,హెచ్. మోహన్ ప్రసాద్ ,ఈ.. బాలరాగయ్య,ఆర్. శైలజ,రాష్ట్ర కౌన్సిలర్ ఎన్. మధుసూదన్ రావు,బి. వెంకటేశ్వర్లు వివిద మండలాల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

కళాకారుడు 'చలంచర్ల'కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : నాటక రంగం పూర్తిగా కనుమరుగవుతున్న నేటి సమాజంలో నాటకరంగంలో అడుగుపెట్టి కందుకూరు ప్రాంతంలో సత్యహరిశ్చంద్ర కాటిసీనుగా ఆ పాత్రకు చలంచర్ల సుబ్బారావు జీవం పోస్తున్నారు. కందుకూరుకు చెందిన చలంచర్ల సుబ్బారావ ప్రముఖ రంగస్థలం కళాకారులు హరిశ్చంద్ర పాత్రధారి డివి సుబ్బారావు మాదిరిగా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా చలంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ తాను కళాకారుడుగా ఎదగటానికి కళాభిక్షను ప్రసాదించిన తన గురువు ఏసుదాస్(దండోరా దాస్) ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అపౌరాణిక నాటక రంగంలో తొలిసారిగా తనను హరిశ్చంద్రుడుగా నాటక రంగానికి పరిచయం చేసిన మరొక గురువు జక్కుల మాలకొండయ్య కు రుణపడి ఉంటానన్నారు. బుల్లితెరకు తనను పరిచయం చేసి అమతం సీరియల్ లో నటింపజేసిన ఇంటూరు వాసుకి రుణపడి ఉంటానన్నారు.వత్తి రీత్యా ప్రభుత్వ ఉద్యోగి అయిన చలంచర్ల సుబ్బారావు కళాకారుడుగా ఇంకా ఎంతో ఎదగాలని ఆయన మిత్రులు కళాభిమానులుకోరుకుంటూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు.

చలంచర్ల సుబ్బారావు , కళాకారుడు

'ఇంటూరి'కి ఘన స్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 3వ వార్డు, ఉప్పుచెరువులో నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి నూతన గహప్రవేశం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య గోచిపాతల మోషే, యర్రా ముసలయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

మనస్థాపంతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలం చెంచిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నరాల శ్రీనివాసులు రెడ్డి (52) మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల మేరకు శ్రీనివాసులురెడ్డి వ్యవసాయం, తన పిల్లల చదువులకు అప్పులు చేశాడు. వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. ఆ అప్పులు తీర్చలేక మనస్థాపంతో ఈనెల 10న ఉదయం 08.00 గంటలకు పొలానికి వెళ్ళొస్తానని చెప్పి వెళ్లాడు.తన పత్తి పొలంలోకి వెళ్లి పురుగు మంద తాగి ఆత్మహత్యకు యత్నించాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రిలో చేర్పించారు. ఆదివారం తెల్లవారుజామున చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఎల్‌ఏ 'పల్లా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాలతో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సూచనలతో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు విశాఖ జిల్లా గాజువాక ఎంఎల్‌ఏ పల్లా శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను కృష్ణాపురం సెంటర్లో మండల యువనాయకులు ఉంటా వెంగలరావు యాదవ్, పువ్వుకట్ల నాగేశ్వరరావు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో చాట్రోలు బ్రాహ్మణపల్లి, కృష్ణాపురం, కంపసముద్రం, బూదవాడ, ఉమ్మాయపల్లి, తిమ్మాయపాలెం, పెగళ్లపాడు, బెడుసుపల్లి గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు టిడిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'వాకాటి'కి ఎంఎల్‌ఏ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : బిజెపి నాయకులు వాకాటి నారాయణ రెడ్డి చిన్నమ్మ వాకాటి చంద్రవదన ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్‌ఏ కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గం చేనిగుంటలోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పూల మాల వేసినివాళి లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ఎంఎల్‌ఏ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు అందజేత

ప్రజాశక్తి-కావలి : 'నర్సింగ్ డే' సందర్భంగా కావలి పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో సోమవారం టి.వి.ఎస్. మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి బాలింతలకు, గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ తోట. వెంకటేశ్వర్లు తన తండ్రి జ్ఞాపకార్థం టి.వి.ఎస్. ట్రస్ట్‌ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి నేడు హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు, సెక్రటరీ గాదిరెడ్డి.హరినాథ్, కావలి గవర్న మెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్లు ప్రియాంక, లక్ష్మి, లోక్‌సత్తా నాయకులు ఎం.మాలకొండా రెడ్డి, ట్రస్ట్ శ్రేయోభిలాషులు పి.వి.ఎన్. సుధాకర్, దామిశెట్టి బాలసురేంద్రనాథ్, నర్సులు పాల్గొన్నారు.

అలరించిన అన్నమయ్య జయంతోత్సవాలు

ప్రజాశక్తి-కావలి : సోమవారం సాయంత్రం ఐదు గంటలకు వాయునందన ప్రెస్‌వీధిలోని రామాలయంలో శ్రీ మాన తాళ్లపాక అన్నమాచార్య 617వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి ఫొటోతో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అన్నమయ్య స్వరార్చన జరిగింది. కార్యక్రమంలో సుమారు 80మందికి పైగా అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. టంగుటూరి జయశ్రీ ,కశవరాజు శ్రీనివాసులు, ఎం.చంద్రశేఖర్, జ్యోతి ప్రజ్వలన చేయగా ప్రార్థన గీతం ప్రముఖ సంగీత విద్వాంసుడు శ్రీధర్ ఆలపించారు. ముందుగా తాళ్లపాలెం సత్యం బందం సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని గణపతిరాజు మారుతి రామారావు టంగుటూరి జయశ్రీలు ఘనంగా నిర్వహించారు. చివరన తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

నేత్రదానానికి ముందుకు రావాలి

ప్రజాశక్తి-కావలి : దేశంలోని అంధులలో దాదాపు 20 శాతం మంది కార్నియా లోపం గల అంధులు ఉన్నారని, చనిపోయిన వారి కార్నియా సేకరించి వారికి చూపు కల్పించవచ్చని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యురాలు, అభయం సేవా సంస్థ నిర్వాహకురాలు ఇలింద్ర శ్రీవాణి ఆధ్వర్యంలో, శ్రీ సత్యసాయి భజన మందిరంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాల సందర్భంగా నేత్ర, అవయవ దానాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. 70 మంది కార్నియా అంధులకు ఒక్కరు మాత్రమే నేత్రదానం చేస్తున్నారని, 140 కోట్ల మందిలో ఒక శాతం నేత్రదానం చేసినా కార్నియా అంధులు ఉండరని ఆయన పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు, అవయవ దానం, బతికి ఉన్నప్పుడే కాలేయ దానం, చనిపోయిన తరువాత భౌతికకాయాన్ని మెడికల్ కాలేజీలకు దానం చేయవచ్చని వివరించారు. ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ, నేత్రదానాన్ని అందరూ ప్రోత్సాహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15మంది చనిపోయిన తరువాత నేత్రదానం చేయించిన కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కొత్తూరు సత్యం, అభయం సేవాసంస్థ నిర్వాహకులు ఇలింద్ర వెంకటేశ్వర్లు (ఇవియస్), నూనె రామమోహన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, ఆరికట్ల మధుసూదన్ రావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, మోడరన్ ఐ బ్యాంకు ప్రతినిధి జి సురేష్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు యస్ స్వర్ణలత, గ్రీన్ హాండ్స్ సంస్థ ప్రతినిధులు గాయత్రి, కామాక్షి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి నూతనంగా ఓటు నమోదు, మార్పులు, చేర్పులు, తదితర క్లైమ్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తహశీల్దార్లు నిర్మలానంద బాబా, వెంకటేశ్వర్లు తెలిపారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వచ్చిన క్లైమ్లను నిశితంగా పరిశీలించి సంబంధిత బిఎల్వోలు నమోదు చేస్తూనే ఉన్నారన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా నూతనంగా ఓటర్లను చేర్పించడంలోనూ, మృతిచెందిన ఓటర్లను తొలగించడంలో వారు కూడా సహకరించాలన్నారు. ప్రస్తుతం మార్పులు, చేర్పులు, తొలగింపులకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ సుధా, కూటమి పార్టీ ప్రతినిధులు నాటకరాణి వెంకట్, పోలిశెట్టి సుబ్బారావు, అల్తాఫ్, సిపిఎం నాయకులు శేషయ్య, తదితరులున్నారు.

దాణాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : పశు సంవర్ధక శాఖ ద్వారా రైతులకు సబ్సిడీతో పశు దాణా అందజేయడం జరుగుతుందని, దీనిని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్లోని పశు వైద్యశాలలో సోమవారం 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను రైతులకు అందజేశారు.

వైద్య రంగంలో నర్సుల పాత్ర ఎనలేనిది..

ప్రజాశక్తి-కోవూరు : వైద్య రంగంలో నర్సులు చేస్తున్న సేవలో కొనియాడదగినవని కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రాణాలకు సైతం తెగించి వారు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోయాయని జిల్లా టీబీ ఎయిడ్స్ నివారణ అధికారి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్పత్రుల్లో పనిచేస్తున్న 18 మంది నర్సులకు మెమెంటో శాలువా గిఫ్ట్ తో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింహమూర్తి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి, కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ట్రస్ట్ సభ్యులు వేముల నిఖిల్ పెద్ది హితేష్ కుమార్, తదితరులు ప్రసంగించారు.

పంట కాలువ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కావలి చెరువు నుండి పట్టణంలో పాతఊరు మీదుగా వెళుతున్న పంట కాలవ నిర్మాణ పనులు చేపట్టాలని కావలి మున్సిపల్ ఆఫీసులో ఆర్.ఓ. వణికిమహేంద్ర కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కావలి చెరువు నుండి పట్టణంలో ఈ పంట కాలవ వెళుతుందని,ముఖ్యంగా పాత ఊర్లో ఈ కాలవ పూడిపోయి దుర్గంధ వస్తున్నది, ఈ కాలవకు ఇరువైపుల నివాసముంటున్న ప్రజలు దుర్వాసనతో, దోమలతో పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా కాలువపై ఉన్న సిమెంట్ రోడ్లు పగిలిపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఈ రోడ్ల గుండా ఉదయం రోజు ప్రజలు, విద్యార్థులు ద్విచక్ర వాహనదారులు వందల మంది రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మీరు ప్రతిరోజు ఇబ్బందులకు గురి అవుతున్నారని అంతేకాకుండా ఈ కాలువకు రెండు వైపులా రక్షణ గోడలు ఎత్తుగా లేనందువలన కన్ను మూస్తే కాలవలో పడే ప్రమాదం ఉన్నదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం కల్పించుకొని ఈ కాలువ శుభ్రత రోడ్ల నిర్మాణం రక్షణ గోడల నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, స్థానిక ప్రజలు ఎస్.మధు, కమలాకర్, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల గది తాళాలెక్కడ..?

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక ఉపకజాన కార్యాలయంలోని విశ్రాంతి పెన్షనర్ల సేద తీర్చే గది తాళాలు ఎవరి చేతిలో ఉండడంతో పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జెవివి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం జెవివి జిల్లా నాయకులు దస్తగిరి అహ్మద్ రామిరెడ్డి మాట్లాడుతూ ఉప ఖజానా కార్యాలయంలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు అధికంగా ఉన్నారని దాంతోపాటు వివిధ రకాల ఉద్యోగులు ఉన్నారన్నారు. ఈ కార్యాలయ సేవలు అందించే కార్యాలయంపైన ఉండడంతో వివిధ సేవలపై వస్తున్న వృద్ధులు మెట్లు ఎక్కాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అన్ని అంగులతో 2023 సంవత్సరం 11వ నెలలో ప్రారంభించి ఒకటిన్నర సంవత్సరం అవుతుందని, అందులో అధిక మంది పెన్షనర్లు వృద్ధాప్యంలో వచ్చి ఇబ్బందులు పడకుండా భవనం కింద ఫ్లోర్లో వీరు ఉండేందుకు ఒక గదిని ఏర్పాటు చేసి ఒక అటెండర్ ఉండేలా పూర్తిస్థాయిలో రూమ్ను ఏర్పాటు చేశారు. కానీ ఆ నిర్మాణం పూర్తయిన నేటికీ వాటి తాళాలు గుత్తేదారులు చేతుల్లో ఉండడంతో పెన్షన్‌దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుత్తేదారుల నుండి తాళాలు తీసుకుని పెన్షన్ దారులకు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముఖ్యంగా కార్యాలయంలో ఒక సీనియర్ అసిస్టెంట్ తో విధులు కొనసాగడం కష్టమవుతుందని డిప్యూటేషన్ మేరకు మరో సిబ్బందిని ఏర్పాటు చేసి మరింత సేవలను అందించాలని వారు కోరారు.

అమృత్ పైలాన్ కూల్చివేత రామిరెడ్డి పనే..

- ప్రెస్‌మీట్‌లో మాజీ ఎఎంసి చైర్మన్ సుకుమార్‌రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-కావలి

కావలిలో ప్రతీ ఇంటికి తాగునీరు అందజేసేందుకు మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కృషితో రూ.100 కోట్ల అంచనాతో మంజూరైన అమృత్ పథకం కోసం అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్మించిన పైలాన్‌ను 10-04-2020 తేదీన అప్పటి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, తమతో పాటు, కొందరు విలేకరులను కలుపుకుని కూల్చివేశారని మాజీ ఎ.ఎం.సి. చైర్మన్, మన్నెమాల సుకుమార్ రెడ్డి వెల్లడించారు. సోమవారం తన "వరాహ వెంచర్స్" కార్యాలయం ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలాన్‌పై తనపేరు వేయలేదని, అదీ కమ్మ వాళ్ళు ఏర్పాటు పథకమని, ఆగ్రహించి, పైలాన్ కూల్చి వేశారని తెలిపారు. దోచుకోవడం - దాచుకోవడం, నమ్మిన వారిని నట్టేట ముంచడం రామిరెడ్డి నైజమన్నారు. పైలాన్ కూల్చివేసేటప్పుడు మొదట తాను వద్దని వారించానని, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి బలవంతం చేయడంతో తాను కూడా నాయకుడి కోసం వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల వైసిపి నాయకులు ప్రెస్‌మీట్‌లో తిరివీధి ప్రసాద్ పైలాన్ కూల్చే టప్పుడు ఉందన్నారు. కానీ ప్రసాద్ అప్పటికి వైసిపిలో చేరలేదని, కావాలని తిరివీధిని ఇరికించాలని కుట్ర చేశారన్నారు. ఇంత మందిమీద పోలీసులు కేసు పెడితే, తాను (రామిరెడ్డి) మాత్రమే బెయిల్ తెచ్చుకుని, మిగిలిన వారిని వదిలేసిన స్వార్థపరుడు తమ నాయకుడన్నారు. ఆయన పరిపాలనలో జగన్‌మోహన్ రెడ్డికి బినామీగా ఉండి, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, గ్రావెల్ మాఫియాలు చేసి, బెంగళూరులో భూములు కొన్నాడని తెలిపారు. అమృత్ పథకంలో గోల్‌మాల్ చేసి, కాంట్రాక్టర్ లక్ష్మి శ్రీధర్ రెడ్డితో కలిసి ఉమ్మడిగా భూములు కొనలేదా.. నువ్వు కోట్లు గడించుకుని కార్యకర్తలకు మాత్రం ఒట్టి చేతులు మిగిల్చాడు అన్నారు. ఎన్నో కుయుక్తులు పన్ని, మోసపుపనులు చేసావు గనుక, 30వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయావు అని, ఇకనైనా నువ్వు చేసిన తప్పులన్నీ ప్రజలముందు ఒప్పుకుని, క్షమాపణలుచెప్పుకోవాలని సుకుమార్ రెడ్డి హితవు పలికారు. కావలిని పరిపాలించిన నిజాయితీ పరులైన ఎం.ఎల్.ఎ.ల బాటలో ప్రస్తుత ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి నడుస్తున్నారని సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో సుకుమార్ రెడ్డి అనుచరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్టుకూరు ధనుంజయరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిని, నెల్లూరులో వారి స్వగృహంలో సోమవారం ఆత్మకూరు మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జిల్లా డిసిసిబి ఈ బ్యాంకు చైర్మన్‌గా ఉన్నప్పుడు అవినీతి లేని పాలన సాగించి అనేకమంది రైతులకు, పేదవారికి, మధ్యతరగతి ప్రజలకు రుణాలను అందించి ఆ స్థానానికే గౌరవం తెచ్చుకున్నారు. ఈ సారి కూడా నియమితులైన సందర్భంగా, అంతకంటే ఎక్కువ గౌరవాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అందుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు. మన రైతాంగానికి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సులభతరంగా రుణాలు రావడం కొంచెం కష్టతరమైనది కాబట్టి మీ బ్యాంకుల ద్వారా రైతాంగానికి కొంచెం సరలింపులు చేసి, వారికి రుణాలు అందించవలసినదిగా కోరారు. దానికి వారు సుముకుత తెలియజేశారు. మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడునున్న సంతోష్ కుమార్, ఉపాధ్యాయుడు ఇందూరు వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులను నివారించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పర్యావరణం దెబ్బతినకుండా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండాలంటే ప్లాస్టిక్ సంచులు వాడకం ప్రతిఒక్కరూ నిషేధించాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్లాస్టిక్ నియంత్రణ పై దుకాణదారులకు పట్టణ ప్రజలకు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు దస్తగిరి అహ్మద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎంపిడిఓ కరీముల్లా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు వాడడం వలన పర్యావరణం దెబ్బతిని భూగర్భ జలాలు అడుగంటి పోయి తాగునీరు సాగునీరుకు అల్లాడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుయువత నాయకులు ముప్పాళ్ళ వెంకట్ చౌదరి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్‌తో కలసి అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ ఆత్మ స్థైర్యంతో రోగులకు సేవలు అందిస్తున్న నర్సులు అభినందనీయులన్నారు. నర్సుల సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని తల్లికడుపులో నుంచి పుట్టిన బిడ్డను మొదట ముద్దాడేది నర్సు అని గుర్తుచేశారు. వైద్య రంగంలో నర్సులు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. పలువురు నర్సులను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అరికట్ల పుల్లయ్య నాయుడు, తోడేటి నరేష్, చెన్న కృష్ణారెడ్డి, పఠాన్ మస్తాన్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మాట్లాడుతున్న నాయకులు

ప్రజలు వాళ్ల హక్కుల కోసం పోరాడాలని మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి పేర్కొన్నారు. ఇబ్రహీంపేటలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం రాష్ట్ర గిడ్డంగుల హమాలీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సి,ఐ,టి,యు కార్యదర్శి చల్ల నరహరి, బోగోలు మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్యలు పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు రావలసిన హక్కులను మనం పోరాటంతో సాధించుకోవాలని, కార్మికులకు కనీస వేతనం పెంచాలని, కార్మికుల కుటుంబాలకు ఆపద సమయంలో ప్రభుత్వ ఆదుకోవాలని, యూనియన్ గా ఏర్పడడం వలన మనకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఇన్సూరెన్, ప్రమాద బీమా పథకాలు కోసం పోరాడి తెచ్చుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ప్రమాద బీమా పథకంలో చేరాలని తెలిపారు. 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అందరూ పాల్గొనాలని, బోగోలు మండల సిపిఎం, సిఐటియు తరపున కోరుతున్నామన్నారు. బోగోలు మండలం కప్పరాల తిప్పలో ఉన్న ప్రభుత్వ రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు పనిచేస్తున్న హమాలీలు బోగోలు సిఐటియు అనుబంధ సంస్థలతో కలిసి యూనియన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. హమాలీల యూనియన్ అధ్యక్షుడిగా గంగాడి మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు దాసరి జనార్ధన్, సెక్రటరీ పచ్చ ప్రశాంత్ జాయింట్ సెక్రెటరీ గద్దగుంట రమేష్, కోశాధికారి పి ప్రసాద్ లు ఎన్నుకోబడ్డారని కార్మికుల సమస్యల కోసం అందరం కలిసి పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్కే అన్వర్ బాషా, సీనియర్ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, రామయ్య, కార్మిక నాయకులు బాదుల్లా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ హమాలీలు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పున్నూరు' అభివృద్ధే లక్ష్యం

- ఎంఎల్‌ఏ ప్రశాంతి రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వారే నిజమైన నాయకులను కోవూరు ఎంఎల్‌ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పున్నూరు గ్రామంలో ఎంఎల్‌ఏ పర్యటించారు. అనంతరం గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన చేపల చెరువును పరిశీలించారు. అనంతరం ఆర్మీ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కొబ్బరి చెట్టు నాటారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ అధికారులు పర్మిషన్ లేకుండా ఎంఎల్‌ఏ పేరు చెప్పి ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడిన కఠినచర్యలు తప్పవని ఎంఎల్‌ఏ హెచ్చరించారు. నియోజకవర్గంలో ఏ ప్రాంతంలోనైనా గ్రావులు ఎత్తడం అలాంటి చర్యలు చేయొద్దన్నారు. ఇసుక రవాణా చేసిన ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకే చేయాలన్నారు. సమయాన్ని మించి చేస్తే అధికారులు కట్టిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పొన్నూరు అభివృద్ధికి పార్లమెంటరీ కార్యనిర్వాహణ కార్యదర్శి చెంచు కిషోర్‌బాబు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. నిత్యం ఆయన గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతారని తెలిపారు. కార్యక్రమంలో ఉడత అసమన్ యాదవ్, బాల బొమ్ము వెంకట శేషయ్య, విజయ్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ' మార్గదర్శకాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అన్నదాత సుఖీభవ పథకం కింద ఒ క్కో రైతుకు రూ.20 వేలు వంతున పంపిణీ చేసేందుకు మార్గ దర్శకాలు విడుదలయ్యాయని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్నదాత సుఖీభ వ పథకానికి మార్గదర్శకాలు విడుద లైనట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

CHANGE OF NAME

Gowdaperu Sravani, W/o Mallikarjuna, Door No: 2-83, Ananthasagaram Village, Kandukur Mandal, SPSR Nellore (Dt), A.P., I Inform to all that my Son Previous Name Gowdaperu Vinnu (Old Name) S/o Gowdaperu Mallikarjuna, here by declare that I have Changed my Son's name as **GOWDAPERU SURYA** (New Name), S/o Gowdaperu Mallikarjuna. The Same Name Continuing in future.

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయం - గుండెమడకల

ROC No: 01 / 2025 **తేది: 12-05-2025**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గుండెమడకల గ్రామ పంచాయతి నందు మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు కాంట్రాక్టు పద్దతిపై PWS స్కీమ్ ఆపరేటర్ పోస్ట్-1, గ్రామ పంచాయతి కార్యాలయ పారిశుధ్య నిర్వహణ కొరకు స్వీపరు కం వాచ్‌మెన్ పోస్టు-1 లకు రెండు సంవత్సరాల కాల పరిమితి అనగా **తేది:01-04-2025 నుండి 31-03-2027** వరకు నిర్వహించుటకు **తేది: 20-05-2025 న ఉదయం: 11:00 గం॥ల** నుండి **మధ్యాహ్నం 2:00 గంటల** వరకు గ్రామ పంచాయతి కార్యాలయం నందు టెండర్లు నిర్వహించబడును. ఆసక్తి కలవారు **రూ.500/-** ధరావత్తు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు పరచవచ్చును. మిగిలిన వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించవలెను.

బంకా శ్రీనివాసులు రెడ్డి, పంచాయతి కార్యదర్శి
గుండెమడకల గ్రామ పంచాయతి, వింజమూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In the Court of the Principal District Judge : Nellore
I.A.No. 254/2025
A.S.No. /2025

Kalavalapalli Venkata Siva Satyanarayana - Petitioner / Appellant / Defendant
Vs
Thallapalli Vishnuvardhan - Respondent/Respondent/Plaintiff

Notice

To,
Thallapalli Vishnuvardhan
S/o **Krishnaiah,**
residing at D.No.27-6-124, A.C.Nagar, Near Balaji Nagar P.S., Nellore-2.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంట్ అప్పిలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం **తే18-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Md. ఆజం హుసేన్, ఎం.కాం., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94416 85676**

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 964 / 2023

Union Bank of India,
Erstwhile Corporation Bank,
Muthukur Branch, Nellore District,
Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
1. Vallabhaneni Pardhasaradhi
and 2 others - Defendants

Notice

To,
D2. G.Dayakar Reddy,
S/o Late **Gandavarapu Shankar Reddy,**
residing at D.No.16-03-916, Srihari Nagar, Bank Colony, Dargamitta,
SPSR Nellore District-524003.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-06-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C. 58 OF 2023

Between:
M/s DhanalakshmiSrinivasan Chit Funds(Andhra) Pvt. Ltd., Ongole Branch, Rep. by its Manager / Forema ...Plaintiff
AND
B. Ravindra & Others ...Defendants

TO OPP 5:-
Upatla Narsimha Charyulu
S/o Srinivasa Charyulu,
Aged about 58 years,
Occ:Jr. Asst Z.P.P. High School,
North Rajupalem, Kadavalur,
Nellore Dist 524366.
R/o: Back Side Of Mahalakshmi Temple,
North Rajupalem, Kodavalur Md,
Nellore Dist, Pin Code: 524001.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 6,72,131/- with subsequent interest and costs and the matter stands posted to 27-05-2025 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 A.M failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD. ONGOLE.
Rep.Branch Manager/Foreman.

ఈతకెళ్లి ఇద్దరు చిన్నారులు గల్లంతు

ప్రజాశక్తి-సంగం : సంగం సమీపంలో కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ఈతకు వెళ్ళి ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది. కోవూరుకు చెందిన చందు, నందు సంగంలో బంధువుల ఇంటికి వచ్చి మధ్యాహ్నం సమయంలో సరదాగా ఈతకు వెళ్ళారు. కనిగిరి రిజర్వాయర్‌కి ఉదయమే నీరు విడుదల చేయడంతో నీరు వేగంగా వెళ్తున్నాయి. ఆ సమయంలో ఇద్దరు అన్నదమ్ములు ఈతకు దిగారు. లోతు తెలియకపోవడంతో గల్లంతయ్యారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైకర్ మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కనియంపాడు గ్రామానికి చెందిన దొడ్ల మాల్యాద్రి (42) ప్రకాశం జిల్లా పామూరుకు వెళ్తుండగా మార్గం మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు కాళ్ళు విరిగి రక్తస్రావం కావడంతో ం108 సహాయంతో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మార్గంమధ్యలో మృతి చెందారు. ఎస్ఐ ఎం.రఘునాథ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రెండు కార్లు ఢీ

- ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : రెండు కార్లు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని విరువూరు రెవెన్యూ పరిధిలోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సీతారాంపురం మండలం దేవిశెట్టిపల్లి నుండి హైదరాబాదుకు కారులు వెళుతుండగా విరువురి నుంచి పామూరు వైపు వెళ్తున్న కారు జాతీయ రహదారి క్రాస్ అవుతుండగా ఎదురెదురుగా రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో దేవి శెట్టిపల్లి నుంచి వస్తున్న కార్ డ్రైవర్ జనపల్లి సుమంత్ కు స్టీరింగ్ గుద్దుకొని పళ్ళు ఊడిపోయి రక్తపు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పామూరు ప్రయివేటు వైద్యశాల తరలించారు. ఈ రెండు కార్లు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యాయి. ఎస్ఐఎం రఘునాథ్ సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, చీరాల
H.M.O.P.No : 147/2024
(IN THE MATTER OF HINDU MARRIAGE ACT, 1955)

Between
ఎదురు లక్ష్మి సునీత W/o సృజన్ బాబు,
9-129A, పెట్రోల్ బంకు వెనుక అమోదగిరిపట్నం.
దేశాయ్ పేట, వేటపాలెం ....పిటిషనర్
మరియు
ఎదురు సృజన్ బాబు ....రెస్పాండెంట్

To
ఎదురు సృజన్ బాబు, S/o వెంకయ్య నాయుడు (లేట్), KCR నగర్, కోట, నెల్లూరు డిస్ట్రిక్ట్

పై నెంబరు పిటిషన్‌ని పిటిషనర్ తనకి మరియు రిస్పాండెంట్ అయిన నీకు మధ్య జరిగిన వివాహమును రద్దుపరచి విడాకులు మంజూరు చేయవలసిందిగా కోర్టు వారిని కోరుచూ నీపై దాఖలు చేసియున్నది. ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.01-07-2025వ తేదిన పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరు అయ్యి మనవి చేసుకొన వలెను, లేనిచో నీపరోక్షమందు విదారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రకటన జారీ చేయువారు
బండారుపల్లి హేమంత కుమార్,
బి.కాం, బి.యల్,
అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం),
చర్చి కంపౌండ్ చీరాల - 523 157
సెల్: 9440242350

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలులో
I.A No. 1175/2024
O.S No. 779/2024

Between:
దేవరపల్లి పుష్పావతి ....పిటిషనర్/వాది
And
దేవరపల్లి రమేష్ మరియు ఇతరులు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

TO :
1వ రెస్పాండెంట్ :
దేవరపల్లి రమేష్, S/o. లేటు నెహేమీయా, వయస్సు 45 సంవత్సరాలు, ప్రయివేటు ఉద్యోగి, C/o. నూతలపల్లి స్వరూప, R/o. రెవిన్యూ కాలనీ, కందుకూరు టౌన్ మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా,
2వ రెస్పాండెంట్ :
నూతలపల్లి స్వరూప, W/o గౌరీ శంకర్, వయస్సు 37 సంవత్సరాలు, గృహిణి, R/o. రెవిన్యూ కాలనీ, కందుకూరు టౌన్ మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై ఐ.ఎ లో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు పై ఐ.ఎ నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే. 24.06:2025 ది కి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 24.06.2025 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పై ఐ.ఎ. విషయమై మీ ఆక్షపణలు ఉన్నయడల తెలియజేసుకొనగలరు. లేనియడల కోర్టువారు పై ఐ.ఎ ని మీ పరోక్షములో విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది : 24/06/2025
ఉదయం 10.30 గంటలకు.

ఇట్లు
విరిగినేని నరసింహారావు
జాజుల మాదురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి
Ch. బాబురావు,
S. మమత,
P. వెంగళ రావు,
పిటీషనరు తరపు న్యాయవాదులు, ఒంగోలు
Ph: 9440077226.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలులో
O.S No. 779/2024

Between:
దేవరపల్లి పుష్పావతి ...వాది
And
దేవరపల్లి రమేష్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
1వ ప్రతివాది :
దేవరపల్లి రమేష్, **S/o.** లేటు నెహేమియా, వయస్సు 45 సం., ప్రయివేటు ఉద్యోగి, **C/o.** నూతలపల్లి స్వరూప, R/o. రెవిన్యూ కాలనీ, కందుకూరు టౌన్ మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా.
2వ ప్రతివాది :
నూతలపల్లి స్వరూప, W/o. గౌరీ శంకర్, వయస్సు 37 సం., గృహిణి, R/o. రెవిన్యూ కాలనీ, కందుకూరు టౌన్ మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా:

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై దావా లో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు పై దావా నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే.24.06.2025 దికి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 24.06.2025 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పై దావా విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసుకొనగలరు. లేనియడల కోర్టువారు పై దావా ని మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది : 24/06/2025
ఉదయం 10:30 గంటలకు,

ఇట్లు
విరిగినేని నరసింహారావు
జాజుల మాదురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి
Ch. బాబురావు,
S. మమత,
P. వెంగళ రావు,
వాది తరపు న్యాయవాదులు, ఒంగోలు
Ph: 9440077226.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.O.P. No.204/2025
IN THE MATTER OF ESTATE OF MINOR GAJJELA JINISHA DAUGHTER OF LATE GAJJELA MADHAN, HINDU, AGED ABOUT 2 YEARS, BEING MINOR REP. BY HER MOTHER AND GUARDIAN NAGELLA VENKATA DIVYA.

Nagella Venakta Divya - Petitioner
Vs
NIL - Respondent

జనరల్ నోటీసు

పై తెలిపిన పిటిషనర్ తన మైనర్ కుమార్తె అయిన గజ్జల జీనీష యొక్క దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిలోని తన సమిష్టి 1/3 వ భాగమున దిగువ ఆస్థిలో మరియొక్క సమిష్టి 1/3 వ భాగం హక్కులుదారులైన గజ్జల కుమారి గారికి విక్రయించుటకుగాను కోర్టు వారి అనుమతి కోరుతూ పై వారి కోర్టులో పై నెంబరు పిటిషన్‌ను దాఖలా చేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు పిటీషన్ జనరల్ నోటీసుకు గాను తేది 18-06-2025 దికి వాయిదా వేసియున్నారు. కావున ఎవరికైననూ సదరు విషయం పై ఏ విధమైన ఆక్షేపణములు ఉన్న యెడల పై వారి కోర్టులో ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేవణలు తెలుపుకోవలసినది లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆస్థి షెడ్యూలు

SPSR నెల్లూరు రి॥డి॥ స్టోన్‌హౌస్‌పేట స॥రి॥ నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ లిమిట్స్ అల్లీపురం మజరా, నవలాకులతోటలు ఏరియా సర్వే నెం. 181/బి-1, య.5-08ట్లు భూమి, అందులో య.0.41 ట్లు భూమి అందులోని య.0.10ట్లు లేక 60 అంకణములు సర్వే నెం.181/బి-1, య.0-41 ట్లు లోని య.0.05 ట్లు లేక 30 అంకణములు. సర్వేనెంబర్లు 162 య.1-50 ట్లు, సర్వే నెం. 181/1, య.5-08 ట్లు లో దక్షిణ పార్శ్వం య.0-86 ట్లు, వెరశి య.2-36 ట్లు లోని య0-94 ట్లు అందులోని తూర్పు పార్శ్వం య.0-54 ట్లు అందులోని 4 1/2 అంకణములు సర్వే నెం.162 లోని య1-50 ట్లు, సర్వే నెం. 181/1, య.0-54 ట్లు అందులోని 25 అంకణములు వెరశి 119 1/2 అంకణముల ఖాళీస్థలమునకు హద్దులు. తూర్పు : రోడ్డు, దక్షిణం : వింత బ్రహ్మారెడ్డి గారి ఇల్లు, పడమర : ఇతరుల ఇల్లు, ఉత్తరం : సత్యం-జి లే-అవుట్. యీ హద్దులలోని 119 1/2 అంకణములలో సమిష్ట 30 అంకణములు లేక 240 చ॥గ॥లు ఖాళీ స్థలమునకు యావత్తు యూజ్‌మెంట్ హక్కులతోటి.

యస్. శ్రీనివాసమూర్తి, B.A., B.L.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.